మాస్టర్ పార్వతీకుమార్

# గోవు - ప్రాముఖ్యత



ధనిష్ఠ

# గోవు - ప్రాముఖ్యత

మాస్టర్ పార్వతీకుమార్

ధనిష్ఠ

| | | | |
|---|---|---|---|
| ప్రథమ ముద్రణ | : 2008 | ప్రతులు | : 500 |
| ద్వితీయ ముద్రణ | : 2009 | ప్రతులు | : 1,000 |
| తృతీయ ముద్రణ | : 2011 | ప్రతులు | : 2,000 |
| చతుర్ధ ముద్రణ | : 2015 | ప్రతులు | : 1,000 |

**వెల : రూ॥ 20-00**

*ప్రాప్తిస్థానము :*

**ధనిష్ఠా ఫౌండేషన్**

15-7-1, ఏంజిల్స్ ఎన్‌క్లేవ్,

కృష్ణనగర్, విశాఖపట్నం - 530 002.

ఫోన్ : 0891-2701531

www.dhanishta.org & info.dhanishta.org

ISBN : 978-81-89467-14-2

*ముద్రణ :*

**సత్యం ఆఫ్‌సెట్ ఇంప్రింట్స్,**

మధురానగర్, విశాఖపట్నం-16.

☏ 0891-2735878, 9849996538

# ధనిష్ఠ

"ధనిష్ఠ" అనగా ధనపూరిత దివ్యవాయువు. ధనమనగ దివ్య సంపద. అది కేవలము డబ్బుకాదు. డబ్బుతో సంపదను కొలువలేము, కొనలేము. సంపద జీవనవైభవము నకు సంబంధించినది. మన శ్రుతులలో అగ్ని, వాయువు, ఇంద్రుడు, బృహస్పతి యిత్యాది దివ్యప్రజ్ఞలను ధనమనిరి. ఆర్షవిజ్ఞానమే నిజమైన ధనము. అట్టి ధనమును కూర్పు చేసి వ్యాప్తి చేయుటకు "ధనిష్ఠ" **1992**లో జనించినది.

"ధనిష్ఠ", డా॥ కంభంపాటి పార్వతీకుమార్‌గారి వాక్కును సి.డి., ఆడియో, వీడియో క్యాసెట్ల రూపములోను, పుస్తక ముల రూపములోను భద్రపరచి సత్సాధకుల కందునట్టి యజ్ఞార్థకర్మను చేపట్టినది.

"ధనిష్ఠ" ఒక చక్కని గ్రంథాలయమును, ధ్యాన మందిరమును, సద్గోష్ఠికై వలసిన వాతావరణమును - "జగద్గురు మందిరము"గ ఏర్పరచి, ఆసక్తి కలవారికి ధ్యానము, స్వాధ్యాయము నేర్పుచున్నది.

## *సంకలనకర్త :* డాక్టర్ కంభంపాటి పార్వతీకుమార్

మాతృదేశము మొదలుగా ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా మరియు ఐరోపా ఖండములలోగల ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకు ప్రచోదనము కలిగించుచూ, భక్తి, జ్ఞానము, వైరాగ్యము, యోగాభ్యాసము యిత్యాది విషయములలో బోధనలు గావించుచూ, పరమగురువుల మార్గాను యాయులకు వెలుగు దారి చూపించుచున్న సత్సాధనా సంపత్తిగల నవయుగ యోగ మార్గదర్శి డాక్టర్ కంభంపాటి పార్వతీకుమార్‌గారు. వారి బోధనలు లెక్కకు మించి యున్ననూ, పలురకములైన విషయ, విజ్ఞాన బోధనలుగా తెలియవచ్చును. అవి బోధనలుగానే కాకుండా నిత్య జీవితమున అనుసరణీయమై, ఆచరణయోగ్యమై, ఆచరించు వారికి సత్యదర్శనమున సత్వర ఫలితముల నందించు చున్నవని తెలుపుట అతిశయోక్తి కానేరదు.

సాంఘిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా రంగములలో వారి నిరంతర సేవలను గుర్తించి, గౌరవించి, ఆంధ్ర విశ్వకళా పరిషత్ "డాక్టర్ ఆఫ్ లెటర్స్"పట్టానందించి, ఆదర్శవంతమైన వారి సేవలను కొనియాడినది.

ఆర్థిక, సాంఘిక, సేవారంగములలో - మానవాళి మనుగడలో సుఖము, శాంతి పరిమళింపజేయు సూత్రముగా ఆధ్యాత్మికత అలరారినప్పుడే, దానికి సాఫల్యత, సార్థకత ఉండునని, "మానవ సేవయే మాధవసేవ" అను మాటకు సరియైన అర్థము యిదేనని శ్రీ కుమార్‌గారు తమ ప్రవర్తన ద్వారా తెలియపరచుచున్నారు.

శ్రీ పార్వతీకుమార్ బాధ్యతగల గృహస్థు, పేరున్న ఆర్థిక సలహాదారు, విజ్ఞానమును వికసింపజేయు గురువు, శారీరక-మానసిక రుగ్మతలను తొలగింపజేయు వైద్యులు, అనేక గ్రంథముల సంకలనకర్త, నిగర్వి, నిర్మల హృదయులు.

జ్ఞానము ఏ ఒక్కరికి చెందినది కాదనియు, జ్ఞానులు సైతము అందరునూ జ్ఞానమునకే చెందిన వారనియూ, జ్ఞానమే సరియగు వాహికల నెన్నుకొని తనను తాను

ప్రకటించుకొను చుండుననియూ, అందుచే నిజముగా ఎవ్వరూ గ్రంథకర్తలు కాజాలరనియూ, సంకలన కర్తలే ననియు శ్రీ కుమార్‌గారి దృఢవిశ్వాసము. విశేష పరిజ్ఞానము గల ప్రతిభావంతు లైనప్పటికి సౌశీల్యముతో సామాన్యుల మిత్రత్వము నభిలషించు సమవర్తి.

శ్రీ పార్వతీకుమార్‌గారి ఆధ్వర్యమున ఎన్నియో ధార్మిక సంస్థలు దేశవిదేశములలో పరహితసేవ గావించు చున్నవి. *"పరహితము పరమధర్మ"* మను ఆర్యోక్తి వారి జీవితమును నడిపించు చున్నది. భగవద్ధ్యానము, స్వాధ్యాయము, పరహితములకు త్రిధాబద్ధులుగా ఎందరో ఆస్తికులకు వారు ప్రపంచమున ప్రచోదనము గావించు చున్నారు. పరమగురు పరంపర వారి కాదర్శము.

**- ధనిష్ఠ**

# ప్రస్తావన

అతి పవిత్రమైన జీవిగా వేదములు గోవును స్తుతించినవి. గోవు సారభూతమైన దివ్యత్వము గలది. భూమిపై గల జీవులను తన క్షీరము ద్వారా పోషించుటకు, స్వస్థత చేకూర్చి ఆరోగ్యమును ప్రసాదించుటకు, గోమయము మరియు గోమూత్రముల ద్వారా భూమిని సారవంతము చేయుటకు గాను గ్రహ దేవతల ప్రార్థనా ఫలితముగా గోవు భూమికి అవతరించినది. గోవు యొక్క సాన్నిధ్యము చేత పరిసరములు పవిత్రీకరింపబడతాయి. గోవు విషయంలో మానవుల వైఖరి ననుసరించి వారి సౌభాగ్యము నిర్ణయింపబడుతుంది.

సాధు స్వభావమునకు (అహింస), ప్రేమ మరియు కారుణ్యములకు గోవును ప్రతీకగా దార్శనికులు, సర్వ దేవతలు కీర్తించిరి. ఏ మానవుడు పై విశేష గుణములను సంతరించుకుంటాడో అతడు తప్పక అభివృద్ధి చెందుతాడని

వేదము చెప్పుచున్నది. ఎవరు అస్వస్థతతోను, కష్టాలతోను నలిగిపోతూ లేమిని అనుభవిస్తున్నారో వారంతా గో సేవ ద్వారా వాటిని అధిగమించగలరు. ఇందులకు తార్కాణ ముగా పురాణములు, ఇతిహాసములు గోవునకు సంబంధిం చిన అనేక గాథలను తెలిపి నిత్య స్ఫూర్తిని కలిగించుచున్నవి.

గోవు యొక్క విశిష్టతను తెలుసుకోదలచిన వారికి వినయముతో ఈ చిరు గ్రంథము సమర్పితము. దీనిద్వారా మానవాళికి సదావగాహన కలిగి గోవు పట్ల ప్రాచీన పూజ్య భావన పునరుద్ధరింపబడుగాక!

**- పార్వతీకుమార్**

# గోవు - ప్రాముఖ్యత

* 'గో' అను సంస్కృత శబ్దము 'కౌ' అను ఆంగ్ల పదమునకు మూలము. 'గో' శబ్దము కాలాంతరమున గోవు యైనది. గ, అ, ఉ అను శబ్దములు 'గోవు' అను పదమునకు సంబంధించినవి. వ్యాకరణరీత్యా రూపాంతరము చెంది పై శబ్దములు 'గోవు'గా మారినవి.

* 'గ' అనెడి బీజాక్షరము గమనమును సూచించును. 'అ' అను అక్షరము మొదటి కిరణమునకు ప్రతీకగా నిలచును. సంకల్పము మరియు శక్తి దీని లక్షణము. 'ఉ' అనునది రెండవ కిరణమునకు ప్రతీక. ప్రేమ మరియు జ్ఞానము దీనియొక్క లక్షణము. గోవును పూజించుట ద్వారా సమాహార శక్తి సత్సంకల్పముగా, ప్రేమ మరియు జ్ఞానముగా గమనము చెందును. గోవును ఆరాధించుటలోని పరమార్థ మిదియే!

* గోవు – సమస్తమైన దివ్యత్వము మూర్తీభవించిన స్వరూపము. అది దివ్యత్వాన్ని పోషించుటలో తల్లి (కామధేనువు), సమృద్ధిని ప్రసాదించేది (కల్పవృక్షము),

అమరత్వాన్ని ప్రసాదించేది (అమృతము), సమస్తమైన దివ్య లక్షణాలకు నెలవు (లక్ష్మి).

* సృష్టికి మూలహేతువులైన ఏడు కక్ష్యల యొక్క స్థితులు కామధేనువుయొక్క క్షీర ధారలనుండి సమకూర్చ బడుచున్నవని వేదఋషులు దర్శించిరి.

* ఏ కక్ష్యకు చెందిన వారికైనను సృష్టియొక్క అవగాహన కలిగినట్లైన అది ఆ కక్ష్యకు చెందిన క్షీరము. ఎవరైతే సృష్టియొక్క ఏడు కక్ష్యలను దర్శిస్తారో వారు మాత్రమే గోవు యొక్క పరిపూర్ణ స్వరూపము ఎఱిగినవారు.

* వేదఋషులు గోవునందు 33 దేవతల అస్థిత్వమును గుర్తించిరి. (వివరములు అనుబంధమున చూడుము)

* ఆవు యొక్క పాలు, పెరుగు, నెయ్యి, గోమయము (మరియు) మూత్రములు అతి పవిత్రములుగా చెప్ప బడినవి. వీటిని వైద్య చికిత్సనందు కూడా వివిధ రకములుగా వినియోగించు చున్నారు.

* కపిల వర్ణముగల (కాఫీ రంగు) గోవు మిక్కిలి శ్రేష్ఠ మైనదిగా చెప్పబడుచున్నది. దీనినే కపిల గోవుగా వ్యవహరింతురు.

* వృషభరాశి యందలి చంద్రుడు ఆవుగాను, వృషభరాశి యందలి సూర్యుడు ఎద్దుగాను, వృషభరాశి యందలి బుధుడు దూడ (వత్సము) గాను చెప్పబడుచున్నది. ఈ విధముగా వృషభరాశి గోవుయొక్క కుటుంబముగా పరిగణింప బడుచున్నది.

* తేజోమండలము యొక్క కేంద్ర నక్షత్రము రోహిణి నుండి వృషభరాశి మీదుగా ప్రసరించు సూర్యుని ప్రత్యేక కిరణములు వృషభముగా భూమిపై రూపొందుచున్నవి. రోహిణి నుండి చంద్రుని మీదుగా ప్రసరించు కిరణములు భూమిపై ఆవుగా రూపొందుచున్నవి. అదే విధముగా రోహిణీ నక్షత్రము యొక్క కిరణములు బుధుని మీదుగా వృషభ ద్వారమున గోవత్సమునకు (దూడ) జన్మ కారణ మగుచున్నవి.

* శ్రీ కృష్ణ భగవానుని జన్మ నక్షత్రము రోహిణి. అతడు గోపాలకుడుగా వ్యవహరింపబడెను. అనగా గోవులను సంరక్షించు వాడని అర్థము. అందువలననే శ్రీకృష్ణ భగవానుని జీవితములో గో సేవ చేయని దినము లేదు.

* కామధేనువు, తెల్లని ఏనుగు (ఐరావతము), శ్వేతహంస

మరియు శ్వేత గరుత్మంతుడు అనునవి స్వర్గము నివాసముగా గలవి. అందుచే అవి అతి పవిత్రములు.

* స్వర్గమునందు కూడా దేవతలు తమ కార్యసిద్ధి కొరకు గోవును పూజించు చుందురు.

* ఆవును, ఎద్దును ఎవరైతే పూజిస్తారో వారు తల్లిదండ్రు లను, పితృదేవతలను, సకల దేవతలను పూజించి నట్లగును.

* నీటిలో గోమయమును కలిపి జల్లిన నేల ఎటువంటి దైనను శుద్ధి పొందును.

* ఘోర కృత్యములు, హత్యలు వంటి దుశ్చర్యలు జరిగిన ప్రదేశములలో మూడు దినములు రేయింబవళ్ళు గోవుల మందను ఉంచినచో అట్టి స్థలము పవిత్రీకరించబడును.

* గోవును స్తుతించి కీర్తించినను, గోవులను దాన మిచ్చి నను, ప్రాతః కాలముననే గోవులను దర్శించినను – వారియందు గోమాత ప్రసన్నమై అదృష్టమును కలుగ జేయును.

* ఎక్కడ గోవులు దుఃఖము పొందునో, ఆకలితో

అలమటించునో, దప్పిక గొనునో, భయపడునో అచ్చట నున్న మానవాళికి స్పర్థలు కలిగి అపరిమితమైన దుఃఖమునకు గురియగుదురు.

* ఎక్కడ గోవులు ప్రశాంత జీవనము సాగించునో, తుష్టిగా ఆహారమును స్వీకరించునో, దప్పికను తీర్చుకొనునో, ఎచ్చట గోవులు తమ శ్వాసను సమతుల్యముగా సాగించునో అచ్చట నుండి దుష్టశక్తులు తరిమివేయ బడును.

* ఎవరు తమయొక్క ఆకాంక్షలను సిద్ధింపజేయ యత్నింతురో అట్టివారు ఆవుకు ఆహారమును, నీరును అందించవలెను. లేదా సాధుపుంగవునకు అట్టి సేవ యొనర్చవలెను. ఇట్టి కార్యమును తాను భుజింపక ముందే చేయవలెను.

* ఆవులను ఎవరైతే పరిరక్షిస్తారో వారి జీవితమందలి కష్టములు తొలగింపబడును.

* గోపూజ మరియు గోసేవ వలన ఇంద్రియములపై స్వామిత్వము సిద్ధించును.

* ఎవరైతే వ్యాధిగ్రస్తమైన ఆవుకు సేవచేసి దాని స్వస్థతకు

పూనుకొంటారో, వారి యొక్క ఆరోగ్యము గోవు యొక్క సాంగత్యముచే చక్కబడును.

* ఎవరు ఆవు యొక్క భయ కారణమును తొలగించుదురో అట్టివారు భయము నుండి విముక్తు లగుదురు.

* నివారణకు సాధ్యము కాని కష్టములు చుట్టిముట్టిన వారికి గోసేవ ద్వారా వాటినుండి బయటపడు మార్గము లభించును.

* ఎవరైతే గోవును దుఃఖమునకు గురిచేయుదురో, చంపుదురో అట్టివారు తప్పించుకొనలేని కష్టములకు గురియగుదురు.

* ఆకలి దప్పికలతో నున్న గోవులను చూచినప్పుడు వాటి సేవ చేయుటను విస్మరించరాదు.

* ఎవరైతే గోవును చంపుదురో వారు దైవమార్గ ప్రవేశానికి అనర్హులు.

* ఎవరు చిరకాలము గోవును హింసిస్తూ బాధిస్తారో, వారు ఈ లోకమున కష్టములకు గురియై తదుపరి కూడా ఉత్తమ గతులను పొందజాలరు.

* ఎవరైతే గోవులను చంపి, వాటి మాంసమును భుజింతురో; ఎవరైతే పై రెండు దుశ్చర్యలను ప్రోత్స హించెదరో వారు లెక్కలేనన్ని జన్మలు దుఃఖమును అనుభ వింతురు.

* భౌతికపరమైన సంపదకన్నా అనేక రెట్లు ప్రకృతి సిద్ధమైన సంపద (పాడి, పంట మొదలగునవి) విలువైనది. సహజ సంపద రూపేణా ఎవరైతే గోసేవ చేస్తారో వారికి గోవు అమితమైన సౌభాగ్యమును ప్రసాదిస్తుంది.

* గో సేవ మరియు గో పూజ ఎవరైతే చేస్తారో వారికి సత్వగుణము సిద్ధిస్తుంది. అట్టివారు ఉన్నత కక్ష్యలకు చేరుకొనుట సుసాధ్యము.

* తేలు కాటుకు గాని, పాము కాటుకు గాని గురియైన వానికి గోమయము వాసన చూపించిన ఉపశమనము మరియు స్వస్థత చేకూరును.

* బొగ్గు మరియు వంటగ్యాసుల ద్వారా వెలువడే పొగకన్నా, ఆవు పేడ పిడకలను కాల్చిన పొగ ఆరోగ్యకరము.

* ఉదయముననే గోవును దర్శించునపుడు దానియొక్క

వెనుక భాగములను తాకినప్పుడు అది చిందించే గోధూళి ఎవరిపై పడునో వారికి తక్షణ పవిత్రీకరణ జరుగుతుంది. అది పవిత్రమైన నదులలో స్నానము చేసినంత ఫలము నిచ్చును.

* ఎవరైతే గోవుల పరిరక్షణకై భూమిని దానము చేయుదురో అట్టి వారికి అనంతమైన సుఖశాంతులు లభించును.

* ఎవరైతే గోవుల పరిరక్షణకై గ్రాసమును పెంచి పోషింతురో అట్టివారు అదే విధముగా పెంచి పోషింప బడుదురు.

* ఎవరైతే గోవుల పరిరక్షణ యెడల అశ్రద్ధ వహించుదురో అట్టివారు తమ యొక్క ఎఱుకనుండి క్రమక్రమముగా దిగజారుదురు.

* గో సేవను క్రతువుగా నిర్వహించువారు అనేక యాగము లను, క్రతువులను నిర్వర్తించిన అనంత ఫలమును పొందెదరు.

* ఎవరైతే అనుదినము గోవును స్పృశించుదురో అట్టివారు పవిత్రీకరింపబడుదురు. ఎవరైతే గో సేవ చేయుదురో

వారు సంపదను పొందెదరు. అవసరమున్నవారికి ఎవరైతే గోవును దానం చేసెదరో వారు అమితమైన ఆత్మ సంతృప్తిని పొందుదురు.

* గోవుతో సమానమైన సంపద, గో సేవతో సమానమైన సేవ ఈ లోకమున లేవు.
* గోపూజ వలన సంవత్సర యాత్రా ఫలము లభించును.
* గోపూజ విష్ణుపూజతో సమానము.
* గోపూజ భూప్రదక్షిణతో సమానము.
* గోపూజ వేదపారాయణముతో సమానము.
* గోవుల పోషణకు, రక్షణకు, అభివృద్ధికి జ్ఞానులు కృషి చేయుదురు.
* ఎన్ని గోవులకు ఒకడు పోషణ వహిస్తాడో, వానికి అంతగా పరిరక్షణ లభిస్తుంది.
* ఆవు పేడయందు అదృష్ట లక్ష్మియొక్క శక్తి ఇమిడి యున్నది.
* ఆవు పంచకము (గో మూత్రము) నందు పవిత్ర నదుల యొక్క శక్తి తరంగములు దాగియున్నవి.

* ఆవు నెయ్యి అమృతతుల్యమైనది. అమృతత్వసిద్ధికి అది సహకరించును.

* ఆవుపాలు బుద్ధి వికాసము నిచ్చును. విచక్షణా జ్ఞానమును ప్రసాదించును. గేదె పాలు బుద్ధిమాంద్యమును కలిగించును.

* ఆవు నేతితో హోమాది క్రతువులు నిర్వర్తించిన వర్షములు కురియును.

* ఆవు పేడయందు లక్ష్మీ శక్తి యున్నట్లే, గోవు మూత్రము నందు గౌరీ శక్తి యున్నదని వైవస్వత మనువు తెలియ చేసిరి.

* గోపూజ, గోసేవల ద్వారా మన దేహములోని అంతర్గత గ్రంథులు స్రవించి ఆరోగ్యమును, సత్శీలమును ప్రసాదించును.

* ఆవు పాలకు, పునరుత్పత్తికి అవసరమైన స్రావములకును సంబంధమున్నది.

* ఉత్తరాయణ పుణ్యకాలము నందు, కుంభరాశి యందలి

సప్తమి తిథి యందు, ప్రతి నెలలోనూ వచ్చెడి చతుర్దశి తిథులు గోపూజకు అత్యంత శ్రేష్ఠములు.

* కార్తీక (వృశ్చిక మాసము), ధనుర్మాసములు గోవును పూజించుటకు మిక్కిలి శ్రేష్ఠమైనవి.

* దూడ (గోవత్సము) సేవించిన పిదప ఆవు నుండి పాలను గ్రహించుట మంచిది. దూడకు లేకుండా ఆవు నుండి పాలను పితుకుట పాపము మరియు దుఃఖకారణము.

* డబ్బు కొరకై ఆవునుండి దూడను వేరుచేయుట వలన ఊహించని దుఃఖములు ప్రాప్తించును. ఆవు-దూడ అవిభాజ్యమైన శక్తులు. వాటిని కడు జాగ్రత్తగా భక్తితో సేవించవలెను. మన యెడల మనమెట్లు జాగ్రత్త వహించెదమో అట్లే వాటిని పరిరక్షించవలెను.

* గోవు యొక్క సాన్నిధ్యము వలన జ్ఞానపరమైన సాధన లన్నింటికిని ఫలసిద్ధి కలుగువరకు సహాయము లభించును.

* గో సేవ వలన ముందు మూడు తరములు, వెనుక మూడు తరములు తరించును.

* భూసారమును పరిరక్షించుటకు గోవు తోడ్పడును. గోవులకు ఆహారమునందించి పోషించుటకు మరియు వాటి అభివృద్ధికి భూమి తోడ్పడును.

* గోవు యొక్క మూత్రము భూసార పరిరక్షణ స్థాయిని నియంత్రించును.

* వేదము గోవుయొక్క, ఉత్పత్తుల యొక్క వినియోగాన్ని తెలియజేస్తుంది. ఆ విధానాలు మనిషికి ఎన్నో విధాలుగా పుష్టిని ఇస్తాయి. గో ఉత్పత్తులు ఐదు. అవి 1. పాలు, పెరుగు, 3. నెయ్యి, 4. ఆవు పేడ, 5. ఆవు మూత్రము.

* ఆయుర్వేద చికిత్సా విధానములో అనేక వ్యాధుల నివారణ కోసం గో సంబంధమైన ఉత్పత్తులను వినియోగించుచున్నారు.

* భూమాత ఈ క్రింది పేర్కొన్న పవిత్రమైన వాటి సాన్నిధ్యము ద్వారా సేద తీర్చుకొని స్ఫూర్తి పొందు చున్నది. అవి : 1. గోవు, 2. జ్ఞానులు, 3. పవిత్ర గ్రంథములు, 4. దాతలు, 5. త్యాగులు, 6. సత్యవాక్పరి పాలకులు.

* గోవును స్పృశింపదలచినవారు గోవుయొక్క తల భాగము కన్నా పృష్ఠ భాగమును స్పృశించుట మంచిది.

* గోవుయొక్క ఫాలభాగమును తాకినచో దానికి ఇబ్బందిగా నుండును. తద్వారా తాకినవారికి అనారోగ్యము కలుగును. గోవుయొక్క వెనుక భాగమును మాత్రమే తాకుట శ్రేయము.

* ఆవు యొక్క మెడ క్రింది భాగము (గంగడోలు)ను ప్రేమతో నిమురుట ద్వారా అది అమితమైన సంతుష్టిని పొందును.

* ఋషులు తరచుగా గోవుయొక్క కనుల ద్వారా చూచెదరు. సాధకులు మరియు శిష్యులు గోమాత యొక్క కారుణ్య పూరితములైన లోచనములను చూచుట ద్వారా లబ్ధిని పొందెదరు.

* ఆవు, దూడను సమష్టిగా పూజింపవలెను. దూడ లేకుండా గోవును పూజించుట భావ్యము కాదు.

* గురువు, గంగ, గాయత్రి, గీత, గౌరి, గోవింద శబ్దములలోగల శక్తియంతయు గోవుయందు ఇమిడి

యున్నది. గోవును పూజించి సేవించుట ద్వారా పైన పేర్కొన్నవాటిని పూజించి సేవించిన ఫలము దక్కును.


* వేదములు, పురాణములు, ధర్మశాస్త్రములు గోసేవను, గోపూజను ఎలా నిర్వర్తించాలో విశదీకరించినవి. ఎవరైతే ఈ జ్ఞానమును ప్రచారము చేయుదురో వారు పరోక్షముగా గోసేవ చేసిన ఫలమును పొందుచున్నారు.

**గోవులను సంరక్షించండి**

**తద్వారా**

**రక్షణ పొందండి!**

# అనుబంధము




## గోవు శరీరమునందలి దేవతలు

| *శరీర భాగము* | *దేవతలు* |
|---|---|
| 1. కుడి కన్ను | సూర్యుడు |
| 2. ఎడమ కన్ను | చంద్రుడు |
| 3. కుడి నాసిక | మిత్రుడు |
| 4. ఎడమ నాసిక | వరుణుడు |
| 5. నుదురు | శివుడు |
| 6. నుదుటి పై భాగము | కుబేరుడు (ధనాధిపతి) |

| | | |
|---|---|---|
| 7. | కుడి కొమ్ము | జయుడు |
| 8. | ఎడమ కొమ్ము | విజయుడు |
| 9. | కుడి చెవి | బుధుడు |
| 10. | ఎడమ చెవి | బృహస్పతి |
| 11. | గొంతు | సరస్వతి |
| 12. | కంఠము పై భాగము | వాగీశ్వరి – వైఖరీ వాక్కు |
| 13. | కంఠము దిగువ భాగము | నకులీ వాగీశ్వరి – పరా వాక్కు |
| 14. | కుడి తొడ | కాలభైరవుడు |
| 15. | ఎడమ తొడ | హనుమంతుడు |
| 16. | కుడి మడమ నుండి చీలమండ వరకు | ఉదయాద్రి |
| 17. | ఎడమ మడమ నుండి చీలమండ వరకు | పశ్చిమాద్రి |
| 18. | హృదయము | విష్ణువు |

| | | |
|---|---|---|
| 19. | మూపురము | బ్రహ్మ |
| 20. | ఉదరము | అగ్ని |
| 21. | పొత్తి కడుపు | భూదేవి |
| 22. | పొదుగు | క్షీరసాగరము |
| 23. | పొదుగు పై భాగము | గురుపరంపర (కుమారులు, సప్తర్షులు మరియు నారదుడు) |
| 24. | వెన్ను చివర (వెనుక) | పార్వతి |
| 25. | పృష్ట భాగము | లక్ష్మి |
| 26. | పృష్టమునకు దిగువ భాగము | పవిత్రనదులు |
| 27. | తోక | కాలసర్పము |
| 28. | కుడి మక్క | దేవమార్గము |
| 29. | ఎడమ మక్క | పితృమార్గము |
| 30. | కుడి కాలు మడమ నుండి చీలమండ వరకు | దక్షిణ ధృవము |

31. ఎడమ కాలు మడమ
నుండి చీలమండ వరకు — ఉత్తర ధృవము

32. రొమ్ములు :

ముందరి కుడి — ఋగ్వేదము

మందరి ఎడమ — యజుర్వేదము

వెనుక కుడి — సామవేదము

వెనుక ఎడమ — అధర్వణ వేదము

33. నాలుగు డెక్కలు :

ముందరి కుడి — స్థితి

ముందరి ఎడమ — ఎఱుక

వెనుక కుడి — ఆలోచన (సంకల్పము)

వెనుక ఎడమ — క్రియ (కృత్యము)

# గో సూక్తమ్

గోసూక్త జపః ఆ గావో అగ్మన్నుత భద్రమక్రన్। సీదన్తు గోష్ఠే రణయన్త్వస్మే। ప్రజావతీః పురురూపా ఇహ స్యుః। ఇన్ద్రాయ పూర్వీరు షసోదుహానాః। ఇన్ద్రో యజ్వనే పృణతే చ శిక్షతి। ఉపేద్దదాతి న స్వం ముషాయతి। భూయోభూయో రయిమిదస్యవర్ధయన్। అభిన్నేఖిల్లే నిదధాతి దేవయమ్। న తా నశన్తి నదభాతి తస్కరః। నైనా అమిత్రో వ్యథిరాదధర్షతి। దేవాగ్ంశ్చ యాభిర్యజతే దదాతి చ। జ్యోగిత్తాభిస్సచతే గోపతిస్సహ। న తా అర్వారేణుకకాటో అశ్నుతే। న సగ్ంస్కృత త్రముపయన్తితా అభి। ఉరుగాయమభయం తస్య తా అను। గావో మర్త్యస్య విచరన్తి యజ్వనః। గావో భగో గావ ఇన్ద్రో మే అచ్ఛాత్। గావస్సోమస్య ప్రథమస్య భక్షః। ఇమయా గావస్సజనాస ఇన్ద్రః। ఇచ్ఛామీద్ధృదా మనసా చిదిన్ద్రమ్। యూయం గావో మేదయథా కృశం చిత్। అశ్లీలం చిత్కృణుథా సుప్రతీకమ్। భద్రం గృహం కృణుథ భద్రవాచః। బృహద్వోవయ ఉచ్యతే సభాసు। ప్రజావతీస్సూయవసగ్ం రిశన్తీః। శుద్ధా అపస్సు ప్రపాణే పిబన్తీః। మా వస్తేన ఈశత మాఽఘశగ్ంసః। పరివో హేతీ రుద్రస్య వృఞ్జ్యాత్। ఉపేదముప పర్చనమ్। ఆసు గోషూప పృచ్యతామ్। ఉపర్షభస్య రేతసి। ఉపేన్ద్ర తవ వీర్యే ॥

# వృషభ సూక్తమ్

ఏతం యువానం పరివోదదామితేన క్రీడం తీశ్చరత ప్రియేణ । మానశ్శాప్తజనుషాసుభాగా రాయస్పోపేణ సమిషామదేమ ॥ 1

నమోమహిమ్న ఉతచక్షుషేతె మరుతాం పిత స్తదహంగృణామి । అనుమన్యస్వసు యజాయజామజుష్టం దేవానామిదమస్తుహవ్యమ్ ॥ 2

దేవానామేష ఉపనాహ ఆసీదపాంగర్భ ఓషధీషున్యక్తః । సోమస్యద్రప్సమవృణీతపూషా । బృహన్నద్రిరభ వత్తదేషామ్॥
3

పితావత్సానాంపతిరఘ్నియానా మధోపితామహ తాం గర్గరాణామ్ । వథ్సోజరాయుప్రతిధుక్పీయూష ఆమిక్షా మస్తు ఘృతమస్యరేతః ॥ 4

త్వాంగావోవృణతరాజ్యాయ త్వాగ్ంహవన్త మరుతస్స్వర్కా॥ వర్ష్మన్క్షత్రస్య కకుభి శిశ్రియాణస్తతోన ఉగ్రోవిభజావసూని॥
5

వ్యర్ధేనవా ఏష పశునా యజతే యస్యైతాని నక్రియన్త ఏషహత్వై సమృద్ధేన యజతేయస్యైతానిక్రియంతే ॥

# OTHER BOOKS THROUGH MASTER K. PARVATHI KUMAR

*The following books are available in: English (E), German (G), Spanish (S), French (F), Hebrew (H), Telugu (T), Hindi (HI) and Kannada (K) languages.*

| | | |
|---|---|---|
| 1. | Agni | E/G/S |
| 2. | Amanaskudu | T/K |
| 3. | Antardarsana Dhyanamulu | T/K |
| 4. | Anveshakudu | T |
| 5. | Asangudu | T |
| 6. | Ashram | E/S/G |
| 7. | Ashram Leaves | E/G/S |
| 8. | Ayurvedic Principles | E |
| 9. | Bharateeya Sampradayamu | T/Hi/K |
| 10. | Bhrikta Rahita Taraka Rajayogamu | T/K |
| 11. | Cow ('Govu' Mahatyam Vivarana) | E/S/K |
| 12 | Cow ('Govu' Mahatyam Vivarana) | H/T |
| 13. | Devapi Maharshi Bodhalu | T/Hi/K |
| 14. | Dhanakamuni Katha | T |
| 15. | Doctorine of Eternal Presence | E/S |
| 16. | Gayatri Mantra - Avagahana | T |
| 17. | Geetopanishad - Gnana Yogamu | T |
| 18. | Geetopanishad - Karma Yogamu | T |
| 19. | Geetopanishad - Sankhya Yogamu | T |
| 20. | Geetopanishad - Dhyana Yogamu | T |
| 21. | Geetopanishad - Karmasanyasa Yogamu | T |
| 22. | Good Friday | E/G/S/F/H |
| 23. | Health & Harmony | E/G |
| 24. | Healer's Hand Book | E |

| | | |
|---|---|---|
| 25. | Hercules-The Man and the Symbol | E/G/S |
| 26. | Himalaya Guru Parampara | T/Hi/K |
| 27. | Jupiter-The Path of Expansion | E/G/S |
| 28. | Just Adjust | E/G/S/F |
| 29. | Jyotirlinga Yatra | T |
| 30. | Katha Deepika | T |
| 31. | Kapila & Kardama | E/G/S |
| 32. | Listening to Invisible Master | E/G/S/F/H |
| 33. | Lord Maitreya-The World Teacher | E/G/S/F |
| 34. | Lectures on Secreat Doctrine-I | E |
| 35. | Lectures on Secreat Doctrine-II | E |
| 36. | Lectures on Secreat Doctrine-III | E |
| 37. | Maitreya Maharshi Bodhalu | T/Hi |
| 38. | Mana Mastaru Garu | T |
| 39. | Mantrams-Their Significance and Practice | E/G/S |
| 40. | Maria Magdalena | E/S |
| 41. | Marriage-Subline Sacrament | E/G/S |
| 42. | Mars (The Kumara) | E/G/S |
| 43. | Maruvu Maharshi Bodhalu | T/Hi/K |
| 44. | Master C.V.V. (Birthday Message) | T/K |
| 45. | Master C.V.V. Noothana Yogamu | T/K |
| 46. | Master C.V.V. Yogamu | T/K |
| 47. | Master C.V.V. Yogamu-Karma Rahityamu | T/K |
| 48. | Master C.V.V. - May Call - I | E/G/S |
| 49. | Master C.V.V. - May Call - II | E |
| 50. | Master C.V.V. - Saturn Regulations | E/G |
| 51. | Master C.V.V. The Initiator - Master E.K. The Inspiror | E |
| 52. | Master E.K. - The New Age Teacher | E/G/S/T |
| 53. | Master M.N. - A Fiery Flame | E/G/S |
| 54. | Mercury - The Alchemist | E/G/S |

| | | |
|---|---|---|
| 55. | Mithila-A New Age Syllabus | E/G/S/K |
| 56. | New Age Hospital Management | E/G/S/F |
| 57. | Occult Meditations | E/G/S |
| 58. | Om Namo Narayanaya | E |
| 59. | Omkaram | T/K |
| 60. | On Change | E/G/S |
| 61. | On Healing | E/G/S |
| 62. | On Love | E/G/S |
| 63. | On Service | E/G/S |
| 64. | On Silence | E/G/S |
| 65. | Our Teacher and His Works | E/G/S |
| 66. | Parikshit - The World Disciple | E/G/S/F |
| 67. | Pranayamam | T/K |
| 68. | Prayers | E/G/S |
| 69. | Rudra | E/G/S |
| 70. | Sai Suktulu / Sai ki Amruthavani | T/H |
| 71. | Sadhana Panchakam | T |
| 72. | Sanghaneeti | T |
| 73. | Teachings of Kapila | E/G |
| 74. | Saraswathi - The Word | E/G/S |
| 75. | Saturn-The Path of Systematised Growth | E/G/S |
| 76. | Shodasopachara Pooja - Avagahana | T |
| 77. | Sound-The Key and its Application | E/G/S |
| 78. | Spiritualism - Business and Management | E/G/S |
| 79. | Spiritual Fusion of East and West | E |
| 80. | Sun - That I am | E/G/S |
| 81. | Sri Dattatreya | G/S/H/T/E |
| 82. | Sri Gurupaduka Sthavam | T/K |
| 83. | Sri Krishna Namamrutham | T |
| 84. | Sri Lalitha (Set-10 parts) | T |

| | | |
|---|---|---|
| 85. | Sri Sastri Garu | T/E/G/S/F |
| 86. | Sri Shiridi Sai Sayings | E/G/S |
| 87. | Steps of Silence | E |
| 88. | The Aquarian Cross | E/G/S |
| 89. | The Aquarian Master | E/G/S |
| 90. | The Doctorine of Ethics | E/S |
| 91. | The Etheric Body | E/G/S |
| 92. | The Golden Stairs | E/S |
| 93. | The Healer's of Hand Book | E |
| 94. | The Path of Synthesis | E/S |
| 95. | The Splendor of Seven Hills | E/T/Hi/S/K |
| 96. | The Teacher - Meaning & Significance | E/G/S |
| 97. | The Teachigs of Lord Sanatkumara | E/G/S |
| 98. | The Teachings of Kapila | E |
| 99. | The Theosophical Movement | E/G/S |
| 100. | The White Lotus | E/G/S/K |
| 101. | Time - *The Key* | E/G/S |
| 102. | Uranus - The Alchemist of the Age | E/G/S |
| 103. | Varunagraha Prabhavamu | T/K |
| 104. | Venus - The Path of Immortality | E/G/S |
| 105. | Violet Flame Invocations | E/G/S |
| 106. | Vrutrasura Rahasyam | T |
| 107. | Wisdom Buds | E/S |
| 108. | Wisdom Teachings of Vidura | E/G/S |

Please visit our website
(www.dhanishta.org / info@dhanishta.org)
for prices
Phone : 0891- 2701531, 2509154



శ్లో॥ గ్రీవా మస్తక సంధేతు
తాసాం గంగా ప్రతిష్ఠితా ।
సర్వదేవ మయోగావః
సర్వతీర్థ మయాస్తదా ॥

గోవు యొక్క కంఠమునకు, గంగడోలునకు మధ్య గంగ కలదు. గోవు యొక్క సమస్త అంగము లందు సమస్త దేవతలు, తీర్థములు గలవు.

Sathyam 984 999 6538

**ధనిష్ఠ**

ISBN : 978-81-89467-14-2